సౌత్ ఇండియా సమ్మిట్‌లో మంత్రి శ్రీధర్‌బాబు తదితరులు

ఎంఎస్‌ఎంఈలకు చేయూత

- మార్గనిర్దేశం చేసేందుకు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్
- సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్
- నగరంలోని పారిశ్రామిక వాడల అభివృద్ధికి చర్యలు
- ఎల్ యుబీ ఎంఎస్‌ఎంఈ సౌత్ ఇండియా సమ్మిట్‌లో మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్, అక్టోబర్ 10 (విజయక్రాంతి): రాష్ట్రంలోని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల(ఎంఎస్‌ఎంఈ)ను మరింత బలోపేతం చేసేందుకు ప్రత్యేకంగా 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను ఏర్పాటు చేస్తామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వెల్లడించారు. ఈ కేంద్రం ద్వారా 'మేడ్ ఇన్ తెలంగాణ' బ్రాండ్ విశ్వవ్యాప్తమయ్యేలా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, మార్కెట్ అవకాశాలు, పెట్టుబడుల అనుసంధానం తదితర అంశాల్లో ఎంఎస్‌ఎంఈలకు మార్గ నిర్దేశం చేస్తామన్నారు. లఘు ఉద్యోగ్ భారతి(తెలంగాణ) ఆధ్వర్యంలో బంజారాహిల్స్‌లోని తాజ్ డెక్కన్‌లో శనివారం నిర్వహించిన 'ఎల్ యుబీ ఎంఎస్‌ఎంఈ సౌత్ ఇండియా సమ్మిట్'ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. ఎంఎస్‌ఎంఈలు లక్షలాది కుటుంబాలకు జీవనోపాధి కల్పిస్తూ పారిశ్రామికాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ఈ రంగం అభివృద్ధికి తమ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యమిస్తున్నదని పేర్కొన్నారు. దేశంలోనే తొలిసారిగా ఎంఎస్‌ఎంఈ పాలసీ తీసుకొచ్చిన ఘనత తెలంగాణకే దక్కిందన్నారు. క్షేత్రస్థాయిలో ఎంఎస్‌ఎంఈలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటికి ఆచరణాత్మక పరిష్కారాలు చూపించేందుకు నెలకోసారి ప్రత్యేకంగా గ్రీవెన్స్ డే నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. హైదరాబాద్‌తో పాటు శివారు ప్రాంతాల్లోని పారిశ్రామిక వాడల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. తెలంగాణ ఎంఎస్‌ఎంఈ ఉత్పత్తులను జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానం చేసేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని వివరించారు. మారుతున్న మార్కెట్ అవసరాలకు అనుగుణంగా నాణ్యత, సాంకేతికత, నైపుణ్యాభివృద్ధి, ఉత్పత్తి సామర్థ్యం పెంపుపై ఎంఎస్‌ఎంఈలు దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ బీఐ ఎండీ రామ్మోహన్ రావు, లఘు ఉద్యోగ్ భారతి(తెలంగాణ) ప్రతినిధులు వై.వెంకటేశ్వర్లు, కే.నరేంద్రనాథ్ దత్, ఓం అనూజ్ ఖదేల్వాల్ తదితరులు పాల్గొన్నారు.

సృజనాత్మక ఆలోచనలకు ప్రోత్సాహం

- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

హైదరాబాద్, అక్టోబర్ 10 (విజయక్రాంతి) : సమాజానికి ఉపయోగపడే సృజనాత్మక ఆలోచనలతో ముందుకొచ్చే ప్రతి ఒక్కరినీ తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. 'కీర్తన అకాడమీ ఆఫ్ మ్యూజిక్', ప్రముఖ నేపథ్య గాయకుడు నేమాని పార్థు ఆధ్వర్యంలో రూపొందించిన 'భాగవతామృతం' (దృశ్య శ్రవణ పద్యకథా మాలిక) మొదటి సంచికను బంజారాహిల్స్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో శనివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న కొద్దీ సమాజంలో నైతిక విలువలు, సంస్కృతి, సంప్రదాయాలు, పురాణాలు, ఇతిహాసాలపై అవగాహన తగ్గుతున్నదన్నారు. ఇలాంటి తరుణంలో మన ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వాన్ని నేటి తరానికి అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. భాగవతంలోని పద్యాలు, వాటి అంతరార్థాన్ని పిల్లలు, యువతకు సులభంగా అర్థమయ్యేలా ఆహ్లాదకరమైన సంగీతం, ఆకట్టుకునే దృశ్యరూపకంతో భాగవతామృతం పేరిట అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. విజ్ఞానంతో పాటు విలువలనూ పెంపొందించే ఇలాంటి తరహా సృజనాత్మక ప్రయోగాలు మరిన్ని రావాలని ఆకాంక్షించారు. భాగవతాన్ని ప్రతి ఇంట్లో వినపడేలా చేసేందుకు కృషి చేసిన కీర్తన అకాడమీ ఆఫ్ మ్యూజిక్ నిర్వాహకులను, గాయకుడు నేమాని పార్థును మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో గనుల శాఖ ప్రత్యేక అధికారి బీఆర్వీ సుశీల్ కుమార్, భోగరాజు మూర్తి, పార్థు నేమాని తదితరులు పాల్గొన్నారు.

గాంధీ భవన్‌ను ముట్టడించేందుకు వస్తున్న బీజేపీ మహిళా మోర్చా నేతలు

ఎంపీ పదవి నుంచి ఎందుకు బహిష్కరించలేదు?

- బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ మేకల శిల్పారెడ్డి
- కాంగ్రెస్ ఎంపీ లైంగిక వేధింపులకు నిరసనగా గాంధీభవన్ ముట్టడి

హైదరాబాద్, అక్టోబర్ 10 (విజయక్రాంతి): దేశవ్యాప్తంగా పర్యటిస్తూ 'స్మాష్ ది పేట్రియార్కీ', మహిళా సాధికారత అంటూ కల్లబొల్లి నీతులు వల్లించే రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ పార్టీ అసలు స్వరూపం మరోసారి బట్టబయలైందని బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ మేకల శిల్పారెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జేఎన్‌యూ) ప్రొఫెసర్, కాంగ్రెస్ ఎంపీ లైంగిక వేధింపులకు నిరసనగా బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో శనివారం గాంధీభవన్ ముట్టడికి యత్నించారు. పోలీసులు వారిని అడ్డుకుని అదుపులో తీసుకున్నారు. శిల్పారెడ్డి మాట్లాడుతూ...ఢిల్లీలోని ప్రతిష్టాత్మక జేఎన్‌యూలో 11 మంది విద్యార్థినులను లైంగికంగా వేధించినట్లు తేలడంతో ప్రొఫెసర్, ఆ పార్టీకి చెందిన ఇన్నర్ మణిపూర్ ఎంపీ డాక్టర్ అంగోమ్చా బిమోల్ అకోయిజంను జేఎన్‌యూ సర్వీస్ నుంచి డిస్మిస్ చేశారని గుర్తుచేశారు. దాదాపు నాలుగు నెలల క్రితం బాధితులు ఫిర్యాదు చేసి, ఇంటర్నల్ కమిటీ విచారణలో లైంగిక వేధింపుల ఆరోపణలు రుజువై జేఎన్‌యూ కఠిన చర్యలు తీసుకుంటే, కాంగ్రెస్ మాత్రం ఆ ఎంపీపై ఇప్పటివరకు ఎలాంటి క్రిమినల్ లేదా క్రమశిక్షణా చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటన్నారు. ఢిల్లీ వీధుల్లో నిరసనల పేరుతో స్వయంగా మహిళా పోలీసులపై చేయి చేసుకునే సంస్కృతి ఉన్న రాహుల్ గాంధీకి మహిళల ఆత్మగౌరవం గురించి మాట్లాడే అర్హతే లేదని శిల్పారెడ్డి మండిపడ్డారు. ఆ ఎంపీపై కేవలం వేటు పడటం సరిపోదని, అతన్ని తక్షణమే పార్లమెంట్ సభ్యత్వంతో పాటు పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుండి శాశ్వతంగా బహిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆయనపై తక్షణమే కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని స్పష్టం చేశారు. మహిళలను కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూసే కాంగ్రెస్ డీఎన్ఏలోనే స్త్రీ గౌరవానికి తావులేదని, ఇలాంటి వరుస ఘటనలు ఆ పార్టీ అసలు నైజాన్ని నిరూపిస్తున్నాయని హెచ్చరించారు.

విద్యార్థుల కలలే రేపటి 'వికసిత' పునాదులు

- ఎమ్మెల్సీ మల్క కొమరయ్య

హైదరాబాద్, అక్టోబర్ 10 (విజయక్రాంతి): విద్యార్థులు నేడు కనే కలలే రేపటి వికసిత్ భారత్‌కు పునాదులని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య పేర్కొన్నారు. సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా శనివారం నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ (డీపీఎస్)లో నిర్వహించిన జిల్లా స్థాయి చిత్రలేఖనం, వక్తృత్వ పోటీలకు మల్క కొమరయ్య హాజరయ్యారు. ఈ పోటీల్లో రాష్ట్రవ్యాప్తంగా 60కి పైగా పాఠశాలలకు చెందిన వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు. వివిధ అంశాలపై తమ సృజనాత్మక ఆలోచనలను చిత్రాల ద్వారా, ప్రసంగాల ద్వారా విద్యార్థులు వ్యక్తపరిచారు. మల్క కొమరయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల కు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు ఇలాంటి కార్యక్రమాలు చక్కని వేదికగా నిలుస్తాయన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆయన బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూము వీరేందర్ గౌడ్, బీజేపీ టీచర్స్ సెల్ కోకన్వీనర్ శివరామకృష్ణ ఆచార్య పాల్గొన్నారు.

పట్నం ఖాళీ.. పల్లెబాట పట్టిన జనం!

- బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో కిటకిట
- ప్రైవేట్ దందాపై ప్రయాణికుల ఆగ్రహం

ఎంజీబీఎస్ బస్ స్టేషన్‌లో బస్సుల కోసం వేచి ఉన్న ప్రయాణికులు

హైదరాబాద్ సిటీబ్యూరో, అక్టోబర్ 10 (విజయక్రాంతి): దసరా పండుగ వేళ భాగ్యనగరం ఒక్కసారిగా బోసిపోతున్నది. నిత్యం రద్దీతో, వాహనాల హోరుతో కిక్కిరిసిపోయే హైదరాబాద్ ప్రధాన రహదారులన్నీ ఇప్పుడు ప్రశాంతంగా కనిపిస్తున్నాయి. పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడంతో నగరవాసులు కుటుంబసమేతంగా సొంతూళ్లకు వెళ్తున్నారు. సాధారణ రోజుల్లో ట్రాఫిక్ కష్టాలతో సతమతమయ్యే వాహనదారులకు దసరా సెలవులు పెద్ద ఊరటనిచ్చాయి. రోడ్లన్నీ ఖాళీగా ఉండటంతో నగరంలో ప్రయాణాలు సాఫీగా సాగుతున్నాయి. అయితే, సొంతూళ్లకు వెళ్లాలనుకునే ప్రయాణికులకు మాత్రం బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో కష్టాలు తప్పడం లేదు. మహాత్మా గాంధీ బస్ స్టేషన్, జూబ్లీ బస్ స్టేషన్ తో పాటు ఉప్పల్, ఎల్బీనగర్, ఆరాంఘర్ ప్రాంతాలు ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. సికింద్రాబాద్, కాచిగూడ, చర్లపల్లి, నాంపల్లి రైల్వే స్టేషన్లలోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. బస్సులు, రైళ్లకోసం ప్రయాణికులు గంటల తరబడి పడిగాపులు కాయాల్సి వస్తోంది. పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకొని టీజీఎస్ఆర్టీసీ దాదాపు 7 వేల ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు ప్రకటించింది. గ్రేటర్ ఆర్టీసీ అదనపు సర్వీసులను కూడా అందుబాటులోకి తెచ్చింది. అయినప్పటికీ కొన్ని ప్రాంతాలకు వెళ్లేవారికి బస్సుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. రద్దీకి తగినట్లుగా మరిన్ని సర్వీసులు నడపాలని, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి ఇబ్బందులు తొలగించాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆర్టీసీ బస్సుల్లో సీట్లు దొరక్కపోవడం, రద్దీ కారణంగా చాలామంది ప్రైవేట్ ట్రావెల్స్, ఇతర వాహనాలను ఆశ్రయిస్తున్నారు. దీన్ని ఆసరాగా చేసుకున్న కొన్ని ప్రైవేట్ ట్రావెల్స్ సంస్థలు అడ్డగోలు వసూళ్లకు పాల్పడుతున్నాయి. సాధారణ ధరలకంటే రెట్టింపు చార్జీలు వసూలు చేస్తుండగా, లగేజీ పేరుతోనూ అదనపు మొత్తాలు గుంజుతున్నారంటూ తీవ్ర విమర్శలు వస్తున్నాయి.

ఈయూ కూటమికే పట్టం!

- ఆర్టీసీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుస్తున్నాం
- ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వెంకన్న ధీమా
- త్వరలోనే సీఎంను కలిసి ఆర్టీసీ విలీనంపై చర్చిస్తామని వెల్లడి
- బస్‌భవన్ వద్ద నేతల సంబురాలు

శనివారం బస్ భవన్ వద్ద సంబురాలు జరుపుకుంటున్న కూటమి నేతలు

హైదరాబాద్, అక్టోబర్ 10 (విజయక్రాంతి): ఆర్టీసీ ఎన్నికల్లో ఎంప్లాయీస్ యూనియన్ (ఈయూ), తెలంగాణ మజ్దూర్ యూనియన్ (టీఎంయూ), నేషనల్ మజ్దూర్ యూనియన్ (ఎన్ఎంయూ) కూటమి దాదాపు ఐదు వేల ఓట్ల భారీ మెజారిటీతో గెలువబోతున్నదని ఈయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ఫలితాలపై అధికారిక ప్రకటన వెలువడిన తర్వాత ఆర్టీసీ యాజమాన్యంతోపాటు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సీఎం రేవంత్ రెడ్డిని కలుస్తామని, ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం ప్రక్రియ గురించి చర్చిస్తామన్నారు. శనివారం హైదరాబాద్‌లోని బస్ భవన్ వద్ద ఈయూ, టీఎంయూ, ఎన్ఎంయూ కూటమి నేతలు సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఈదురు వెంకన్న మీడియాతో మాట్లాడుతూ.. ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో తమ కూటమి ఘన విజయం సాధించడం ఖాయమైందన్నారు. పదేండ్ల సుదీర్ఘ విరామం తర్వాత ఆర్టీసీలో ఎన్నికలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. 'ఇంతకాలం తర్వాత ఎన్నికలు జరిగినప్పటికీ కార్మికులు మా కూటమి వైపే మద్దతుగా నిలిచి విజయాన్ని అందించారు. అధికారిక ప్రకటన రావడమే తరువాయి. కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వీలైనంత త్వరగా అమలు చేయాలి. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు, పెండింగ్‌లో ఉన్న హామీల పరిష్కారంపై త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి చర్చింస్తాం' అని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగ భద్రతతో పాటు కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తామన్నారు. ఇతర కూటమి నేతలు ధన బలంతో కార్మికులను ప్రలోభ పెట్టే ప్రయత్నం చేశారని ఆయన ఆరోపించారు.

17న అధికారిక ప్రకటన

ఈ నెల 9న విధుల్లో ఉన్న డ్రైవర్లు ఓటు వేయనందున ఈ నెల 14, 15న పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు అవకాశం కల్పించారు. ఈ నెల 17న ఓట్లను లెక్కించి ఫలితాలను అధికారికంగా వెల్లడిస్తారు. కాగా, తాము మద్దతు ఇచ్చిన టీడబ్ల్యూయూ సంఘం ఓడిపోతుండటంపై పీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు ఆర్టీసీ కార్మికుల్లో ప్రచారం జరుగుతున్నది. ఈ ఎన్నికల్లో మొత్తం 12 సంఘాలు మూడు కూటములుగా బరిలో నిలిచాయి.

ఇంకా బతికే ఉన్నావా?

- పురుగుల మందు తాగి చావలేదా!
- రైతును ఉద్దేశించి గజ్వేల్ తహసీల్దార్ వ్యాఖ్యలు
- ఆరు నెలల క్రితం ఘటన
- వీడియోను ఎడిట్ చేసి వక్రీకరించారు
- గజ్వేల్ ఎమ్మార్వో స్వామి

గజ్వేల్, అక్టోబర్ 10: 'ఇంకా బతికే ఉన్నావా? పురుగుల మందు తాగి చావలేదా' అంటూ గజ్వేల్ ఎమ్మార్వో స్వామి ఓ రైతు పట్ల చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో ప్రజలను ఆగ్రహానికి గురిచేసింది. సమస్యను పరిష్కరించాలని గజ్వేల్ తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన గజ్వేల్ మండలం మక్తమాసాన్ పల్లి గ్రామానికి చెందిన ఓ రైతును ఎమ్మార్వో స్వామి ఇంకా బతికే ఉన్నావా అంటూ పలకరించడం ఆ వీడియోలో చూసిన ప్రజలు అధికారులు రైతులు ప్రజల పట్ల చూపిస్తున్న నిర్లక్ష్యానికి వీడియో ఆధారంగా నిలుస్తుందని వ్యాఖ్యలు చేస్తున్నారు. వాట్సప్ గ్రూపులలో అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఈ వీడియో దాదాపు ఆరు నెలల క్రితం జరిగిన సంఘటనకు సంబంధించిన వీడియోగా అధికారులు వెల్లడిస్తున్నారు. మొత్తమాసాన్ పల్లి గ్రామానికి చెందిన రైతులు రింగ్ రోడ్డులో భూములు కోల్పోయారు. పరిహారం ఆలస్యం కావడంతో పలుమార్లు తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. కొందరు రైతులకు పరిహారం రాగా వీడియోలో ఉన్న సదరు రైతుకు పరిహారం అందలేదు. ఈ విషయమై తహసిల్దార్ స్వామిని సదరు రైతు తనకు పరిహారం జమ కాలేదని, అధికారులే తమకు పరిహారం ఇవ్వడం లేదని పలుసార్లు మొరపెట్టుకున్నాడు. కాగా ప్రభుత్వం ఒక్కొక్కరిగా భూములు కోల్పోయిన రైతులకు పరిహారం అందిస్తుండగా గత కొద్ది రోజుల క్రితమే వీడియోలో ఉన్న రైతు ఖాతాలో పరిహారం జమ అయ్యింది. వివరాలు పూర్తిగా తెలుసుకున్న రైతు తమ కార్యాలయానికి వచ్చిన సందర్భంలో ఎమ్మార్వో స్వామి వ్యంగ్యంగా నువ్వు ఇంకా బతికే ఉన్నావా? పురుగుల మందు తాగి చావలేదా అంటూ ప్రశ్నించారు. ఎమ్మార్వో మాటలకు రైతు మరింత బాధపడుతూ అలా నవ్వుతారు ఏంటి సార్ అంటూ తన వ్యాఖ్యలు కొనసాగించాడు. ఇదిలా ఉండగా రైతును అవమానిస్తూ ఎమ్మార్వో వ్యాఖ్యలు చేశాడంటూ గజ్వేల్ ప్రాంత ప్రజలతో పాటు ఇతర ప్రాంతాల ప్రజలు కూడా ఎమ్మార్వో వైఖరి పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

వీడియోను ఎడిట్ చేశారు: ఎమ్మార్వో స్వామి

తాము రైతులతో మాట్లాడిన వీడియోను వారి అవసరమైన మేరకు ఎడిట్ చేసి ఎవరో వ్యక్తులు దుష్ప్రచారం చేస్తున్నారని తహసీల్దార్ స్వామి ఆరోపించారు. ఐదు ఆరు నెలల క్రితం మండల పరిధిలోని మక్తమాసాన్ పల్లి గ్రామానికి చెందిన రైతులు రింగ్ రోడ్డు భూ పరిహారం సంబంధించి తమను కలిశారని, తానేదో కక్షపూరితంగా రైతు పట్ల వ్యవహరిస్తూ పరిహారం డబ్బులను ఇవ్వడం లేదని తనపై ఆరోపణలు చేసినట్లు ఎమ్మార్వో స్వామి వెల్లడించారు. ప్రభుత్వం ఒక్కొక్కరిగా రైతులకు డబ్బులు జమ చేస్తుండగా, కొద్ది రోజులకు సదరు రైతు ఖాతాలో డబ్బులు జమ చేసిందని ఆ సమస్య అంతటితో సద్దుమణిగిందన్నారు. కానీ పాత వీడియోను కట్ చేసి తమపై దృష్టి ప్రచారం చేసిన వారిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో స్వామి వెల్లడించారు.

అన్నదాతల పట్ల అమానవీయం!

- రైతును చావలేదా అని అడుగుతారా?
- గజ్వేల్ తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలి
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, అక్టోబర్ 10 (విజయక్రాంతి): అన్నదాతల పట్ల ఇంత అమానవీయంగా వ్యవహరిస్తారా అంటూ బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తన వ్యవసాయ భూమిని, జీవనాధారాన్ని కాపాడుకోవాలని గజ్వేల్ ఎంఆర్వో కార్యాలయానికి వెళ్లిన రైతును అధికారి అవమానించిన తీరు సిగ్గుచేటని మండిపడ్డారు. తన భూమిని కాపాడుకోవడానికి సాయం కోరిన రైతును ఇంకా పురుగుల మందు తాగలేదా? ఇంకా బతికే ఉన్నావా? అంటూ అధికారి ప్రశ్నించినట్లు వెలుగులోకి వచ్చిన వీడియోపై శనివారం ఎక్స్ వేదికగా స్పందించారు. 'అన్నం పెట్టే రైతులను ఇలాగేనా మనం చూసుకునేది? తోటి మనిషితో ఈ అధికారి వ్యవహరించిన తీరు చూస్తే, ఆయన మానసికంగా ఎంతటి అమానవీయ స్థితిలో ఉన్నారో అర్థమవుతోంది' అని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ ఘటనపై తక్షణమే స్పందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (తెలంగాణ సీఎస్)ను కేటీఆర్ డిమాండ్ చేశారు. రైతును అవమానించిన గజ్వేల్ ఎంఆర్వోపై చర్యలు తీసుకోవాలని కోరారు.

జిల్లాల పునర్వ్యవస్థీకరణతో సుపరిపాలన

తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి స్వపరిపాలనను అందించిన కేసీఆర్ జిల్లాలను పునర్వ్యవస్థీకరించి సుపరిపాలను అందించారని కేటీఆర్ తెలిపారు. 10 జిల్లాలను 33 జిల్లాలు చేయడం ద్వారా గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికార వికేంద్రీకరణ జరిపి, ప్రజల ముంగిటికే పాలన తీసుకొచ్చిందని గుర్తు చేశారు. ఈ మేరకు శనివారం ఎక్స్ వేదికగా కేటీఆర్ స్పందించారు. కొన్ని దశాబ్దాల ఆయా ప్రాంతాల ప్రజలకు ఉన్న ఆకాంక్షలను నెరవేరుస్తూ కొత్త జిల్లాలను ఏర్పాటు చేయడమే కాదు, ఆ ప్రాంత విశిష్ఠత ఉట్టిపడేలా జిల్లాలకు నామకరణం చేశారని తెలిపారు. జిల్లా కేంద్రాలకు వెళ్లేందుకు గతంలో 100–150 కిలోమీటర్లు ప్రయాణించాల్సిన పరిస్థితి మారి, నేడు జిల్లా కేంద్రాలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని, తెలంగాణలోని నలుమూలల ప్రభుత్వ కార్యాలయాలు ప్రారంభమయ్యాయి, వైద్య, విద్యా సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత వచ్చింది, గడపగడపకు సంక్షేమం అందిందని పేర్కొన్నారు.

మరిన్ని వార్తలు
www.vijayakranthinews.comలో..

పబ్లిక్ నోటీసు
యశోద హాస్పిటల్స్

మెడికల్ రికార్డ్స్ తొలగించబడుచున్నవి

యశోదా హాస్పిటల్స్ సోమాజిగూడ, మలక్‌పేట్, సికింద్రాబాద్ వారు 01 జనవరి 2021 నుండి 31 డిసెంబర్ 2021 వరకు మధ్యగల "మెడికల్ రికార్డ్స్ ఐ.పి." తొలగించుటకై నిర్ణయించినారు (ఇండియన్ మెడికల్ కౌన్సిల్ రెగ్యులేషన్స్ 2002, కోడ్ ఆఫ్ మెడికల్ ఎతిక్స్, చాప్టర్ 1, పేరా 1.3.1) అనుసరించి. మరింత సమాచారము కొరకు ఈ క్రింది ఫోన్ నంబర్ల లో 30 రోజుల లోగా సంప్రదించగలరని మనవి

040-6777 8999 సికింద్రాబాద్
040-6777 6666 సోమాజిగూడ
040-6777 7888 మలక్‌పేట్

డి. ప్రభాకర్, మెడికల్ రికార్డ్స్ ఆఫీసర్
యశోద హాస్పిటల్స్, హైదరాబాద్, తెలంగాణ


JPNCE MAHABUBNAGAR UGC AUTONOMOUS
JAYAPRAKASH NARAYAN COLLEGE OF ENGINEERING
(Approved by AICTE, Affiliated to JNTU Hyderabad)
NAAC ACCREDITED/UGC AUTONOMOUS INSTITUTION
Dharmapur, Mahabubnagar - 509 001, Telangana
30 YEARS OF EXCELLENCE
CELEBRATING 30 YEARS OF EXCELLENCE
Cordially invites you to CLOSING CEREMONY of
Lok Nayak, Bharat Ratna
SRI. JAYAPRAKASH NARAYAN
People's leader & freedom fighter, social reformer & advocate of ethical governance
11th Oct 1902 - 8th Oct 1979
JAYAPRAKASH NARAYAN TROPHY-2026
SENIOR MEN'S
OPEN BOXING CHAMPIONSHIP
11th October 2026 | 10:30 AM
Venue:
JAYAPRAKASH NARAYAN COLLEGE OF ENGINEERING
Dharmapur, Mahabubnagar, Telangana
Chief Guest
Dr. RAKESH MISHRA
National President
IABF
SPECIAL OCCASIONS
Garlanding of Loknayak
SRI. JAYAPRAKASH NARAYAN
on his 124TH BIRTH ANNIVERSARY
NAVRATRI CELEBRATIONS
Inauguration of
Navratri Saraswathi Matha Puja
11th Oct 1902 - 8th Oct 1979
Invited by : Sri. K.S. RAVI KUMAR
Chairman,
Jayaprakash Narayan College of Engineering
IBA INTERNATIONAL BOXING ASSOCIATION
Powered by : TELANGANA BOXING DEVELOPMENT ASSOCIATION

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
అస్సెట్ రికవరీ శాఖ
టెక్నో క్రాఫ్ట్స్ ఇండస్ట్రియల్ ఎస్టేట్స్, బాలానగర్, మెయిన్‌రోడ్డు, హైదరాబాద్–500037, తెలంగాణ

తాకట్టు క్రింద వాహనం అమ్మకం కొరకు ఇ-వేలం ప్రకటన

శ్రీమతి సుజాత రత్లావత్ నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు బకాయి 30–09–2026 నాటికి రూ. 27,24,765.13 /- (ఇరవై ఏడు లక్షల ఇరవై నాలుగు వేల ఏడు వందల అరవై ఐదు రూపాయల పదమూడు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు చార్జీలతో రాబట్టుకొనుటకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తాకట్టుపెట్టబడిన/ ఛార్జ్ చేయబడిన, బ్యాంక్ ద్వారా జప్తు విధానం ద్వారా స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన వాహనం " ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు " అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన 28-10-2026న విక్రయించబడతాయని ప్రత్యేకించి రుణగ్రహీత (లు)/ హామీదారు (లు)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. రిజర్వుధర మరియు బయానా డిపాజిట్, బిడ్ పెంపుదల కూడా దిగువ ఇవ్వబడింది.

రుణగ్రహీత (లు)/ హామీదారు (లు) పేరు మరియు చిరునామా: 1. శ్రీమతి సుజాత రత్లావత్, భర్త రవి రత్లావత్, ఇంటి నం. 9–1–202/140, వాంబే కాలనీ, లక్ష్మీగూడ, హనుమాన్ టెంపుల్ దగ్గర, రోడ్ నం.6, కాటేదాన్, కె.వి.రంగారెడ్డి, హైదరాబాద్–500077 మరియు 2. శ్రీమతి సుజాత రత్లావత్, భర్త రవి రత్లావత్, P.No.845, గ్రౌండ్ ఫ్లోర్, సెక్రటేరియట్ కాలనీ, గోల్డెన్ టెంపుల్, మణికొండ, హైదరాబాద్–500089 మరియు 3. శ్రీమతి సుజాత రత్లావత్, భర్త రవి రత్లావత్, ఇం.నం. 5–96, కాంచిరావుపల్లె, పెబ్బేరు, వనపర్తి, తెలంగాణ–509120.

వాహనం వివరణ

క్ర. సం.	వాహనం వివరణ	వివరాలు	రిజర్వు ధర / బయానా/ బిడ్ పెంపుదల
1	రిజిస్ట్రేషన్ నెంబరు	TG 13 T 2702	
2	నమోదిత యజమాని	శ్రీమతి రత్లావత్ సుజాత	
3	రిజిస్ట్రేషన్ తేది	12.12.2024	Rs.15,39,000/- (పదిహేను లక్షల ముప్పై తొమ్మిది వేల రూపాయలు మాత్రమే)
4	వాహనం తరగతి / రంగు	Maxi Cab/White	
5	వినియోగించిన ఇంధనం	Diesel	
6	తయారీ / మోడల్	Toyota Innova Crysta 2.4G (GX+ MT) BSVI-PH2-8-Seater	Rs.1,53,900/- (ఒక లక్ష యాభై మూడు వేల తొమ్మిది వందల రూపాయలు మాత్రమే)
7	ఛాసిస్ నెంబరు	MBJJB8EM9016733781024	
8	ఇంజిన్ నెంబరు	2GDA840449	Rs.15,390/- (పదిహేను వేల మూడు వందల తొంభై రూపాయలు మాత్రమే)
9	తయారీ నెల / సంవత్సరం	10/2024	
10	RTA	RTA-Hyderabad-WZ-TG013	

ఇ- వేలం తేది మరియు సమయం: 28–10–2026 మ. 12.00 గం. నుండి మ. 03.00 గం.
(5 నిమిషాల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్స్‌తో) ఇ–వేలం వెబ్‌సైట్–https://www.bankeauctions.com
బయానా దాఖలుకు చివరి తేది : 28–10–2026న ఉ. 11.00 గం. వరకు
వాహనాల తనిఖీ కొరకు తేది మరియు సమయం: 26–10–2026న ఉ. 11.00 గం.నుండి సా. 04.00 గం.
బయానా మరియు బిడ్ మొత్తం చెల్లింపు కొరకు బ్యాంకు ఖాతా & IFSC కోడ్ వివరాలు - A/c No.560001980050000; IFSC Code- UBIN0556009.
ఖాతా పేరు/ శాఖ–ఇన్‌వార్డ్ RTGS/అస్సెట్ రికవరీ శాఖ, హైదరాబాద్

లాగిన్ ఐడి & పాస్‌వర్డ్, డేటా అప్‌లోడింగ్ బిడ్ డాక్యుమెంట్స్ దాఖలు, ఆన్‌లైన్‌లో శిక్షణ/ ప్రదర్శన , ఇంటర్ సే బిడ్డింగ్ మొ.వాటిలో సహాయం కావల్సిన ఆసక్తిగల బిడ్డర్లు సంప్రదించండి: https://www.bankeauctions.com, M/s. C1 India Pvt Ltd, టెలి: హెల్ప్‌లైన్ నం.7291981124/25/26 మొబైల్ నం.: 9948182222, శ్రీ ధరణి కృష్ణ, హెల్ప్‌లైన్ ఇ–మెయిల్ ఐడి: dharani.p@c1india.com & support@bankeauctions.com.
ఆన్‌లైన్ ఇ–వేలం బిడ్ ఫారం కలిగిన ఇ–వేలం టెండరు డాక్యుమెంట్, డిక్లరేషన్, ఆన్‌లైన్ ఇ–వేలం అమ్మకం యొక్క సాధారణ నియమ నిబంధనలు https://www.bankeauctions.comలో లభిస్తాయి.
బిడ్ దాఖలుకు ముందు వాహనం యొక్క కండీషన్ మరియు డాక్యుమెంటేషన్ గురించి తనిఖీ చేసుకొని మరియు సంతృప్తి చెందుట ఆసక్తిగల బిడ్డర్ల బాధ్యత. ఎవరైనా వ్యక్తి లేదా కార్పొరేట్ పాల్గొన్నప్పుడు అన్ని విధాలుగా అమ్మకం క్రింద ఆస్తిని ప్రభావితం చేయు క్లెయిమ్‌లు / బకాయిలు మరియు ఆస్తులుగా తమకు తాము బిడ్డర్లు సంతృప్తి చెందినట్లుగా భావించగలరు.
బ్యాంకుకు తెలిసిన ఉత్తమ పరిజ్ఞానం మేరకు ఆస్తి / వాహనంపై ఎటువంటి తాకట్టు రుణభారాలు లేవు. అయితే కాగోరు బిడ్డర్లు వేలానికి ఉంచబడిన తాకట్టు రుణభారాలు మరియు ఆస్తిని ప్రభావితం చేయు క్లెయిమ్‌లు / హక్కులు / బకాయిలు గురించి తమ బిడ్ దాఖలుకు ముందు తమ స్వంత విచారణలు చేసుకోవలెను. ఇ–వేలం అమ్మకం ఎటువంటి ప్రాతినిధ్యం వహించదు మరియు ఆస్తి అమ్మకానికి బ్యాంకు ఏదేని నిబద్ధత లేదా ఏదేని ప్రాతినిధ్యం కలిగిఉన్నట్లుగా భావించరాదు. ఏదేని మూడవ పార్టీ క్లెయిమ్‌లు / హక్కులు / బకాయిల కొరకు ఏవిధంగాను బ్యాంకు బాధ్యత వహించదు.
వేలం సంబంధిత విచారణల కొరకు శాఖను సంప్రదించండి లేదా ఇ–మెయిల్ ubin0556009@ unionbankofindia.bank.inకు ఇ–మెయిల్ చేయండి. లేదా సంప్రదించండి చీఫ్ మేనేజర్, యతీష్ భట్ (8077983839) / డీలింగ్ ఆఫీసర్, రాజశేఖర్ (9000047286)
గమనిక: గెలుపొందిన బిడ్డరు వాహనం రిజిస్ట్రేషన్ (FRC) మార్పు కొరకు మరియు వాహనం యొక్క పెండింగులో పన్నులు మరియు చలాన్‌లు చెల్లించుటకు బాధ్యులౌతారు.

తేది: 09-10-2026, ప్రదేశం: హైదరాబాద్ — అధీకృత సంతకందారు,యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ARB

यूनियन बैंक ऑफ इंडिया भारत सरकार का उपक्रम
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
అస్సెట్ రికవరీ శాఖ
మొదటి అంతస్తు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బిల్డింగ్, TIE గేట్ నం.2 ప్రక్కన , మెయిన్ రోడ్, బాలానగర్, హైదరాబాద్, తెలంగాణ –500037

ఇ–వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటి ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 మరియు9 నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్‌ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ–వేలం అమ్మకం ప్రకటన. దిగువ తెలిపిన రుణగ్రహీత (లు) మరియు హామీదారు (లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు దిగువ తెలిపిన బకాయి మొత్తం రాబట్టుకొనుటకు సెక్యూరిటీ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ ఛార్జ్ చేయబడిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూరిటీ క్రెడిటార్) యొక్క అధీకృత అధికారికి భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తులు దిగువ తెలిపిన తేదీన **"ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన విక్రయించబడతాయిని ముఖ్యంగా ప్రత్యేకించి రుణగ్రహీత (లు) మరియు హామీదారు (లు)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. రిజర్వు ధర మరియు బయానా డిపాజిట్, బిడ్ పెంపుదల కూడా దిగువ తెలియజేయబడినవి.

రుణగ్రహీత, కో–అప్లికెంట్ మరియు హామీదారు పేరు మరియు చిరునామా : రుణగ్రహీత: శ్రీ సముద్రాల ఆదర్శ కృష్ణ చైతన్య , తండ్రి ఎస్. ఆనంద సందర్శ్, ఇం.నం. 1–8–702/33/27, విద్యానగర్, వీధి నం.1, శంకర్‌మఠ్ వెజిటబుల్ మార్కెట్, హైదరాబాద్, తెలంగాణ–500044. 2. కో–అప్లికెంట్ –సహిత–తనఖాదారు: శ్రీమతి ఎస్. నళిని భర్త ఎస్. ఆనంద సందర్శ్, ఇం.నం.1–8–702/33/27, పద్మ కాలనీ, హైదరాబాద్, తెలంగాణ–500044. కో–అప్లికెంట్: శ్రీ సముద్రాల ఆనంద్ సందర్శ్ , తండ్రి ఎస్. అనంతరామ్, ఇం.నం. 1–8–702/33/27, పద్మ కాలనీ, వెజిటబుల్ మార్కెట్ దగ్గర, నల్లకుంట, హైదరాబాద్, తెలంగాణ–500044. స్థిర సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించి రాబట్టుకొను సెక్యూర్డ్ రుణం 31–08–2026 నాటికి రూ. 37,99,646.87 మరియు దానిపై తదుపరి వడ్డీ, ఛార్జీలు, వ్యయాలు మరియు ఖర్చులతో

విక్రయించే స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ:
శ్రీమతి ఎస్. నళిని భర్త ఎస్. ఆనంద సందర్శ్‌కు చెందిన తెలంగాణ, హైదరాబాద్, అఫ్జల్‌గంజ్, అశోక్ బజార్ వద్దగల మున్సిపల్ నం. 15–5–726 కలిగిన ఆవరణలో 626.00 చ.గజాల మొత్తంలో 6.00 చ.గజాల విస్తీర్ణపు భూమి అవిభాజ్యవాటాతో సహా 300 చ.అడుగుల విస్తీర్ణం, లక్ష్మీ ఆర్కేడ్ గ్రౌండ్ ఫ్లోర్‌లో కమర్షియల్ షాప్ నం. 15 యావత్తూ మరియు సరిహద్దులు: గిఫ్ట్ సెటిల్‌మెంట్ ప్రకారం సరిహద్దులు: ఉత్తరం: లిఫ్ట్, దక్షిణం: షాప్ నం.14, తూర్పు: కారిడర్, పడమర: పొరుగువారి ఆస్తి.
గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ నం.1583/2017, తేది: 29-06-2017, SRO: దూద్‌బౌలి
గూగుల్ కో–ఆర్డినేట్స్ : 17.3748145, 78.4767934

రిజర్వు ధర: రూ.12,60,000/- బయానా:రిజర్వు ధరలో 10% బిడ్ పెంపుదల : రూ .15,000/-

ఇ–వేలం తేదీ & సమయం: 28–10–2026న మ.12.00 గం. నుండి సా. 5.00గం.
(10 నిమిషాల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్స్‌తో) ఇ–వేలం వెబ్‌సైట్ : https://baanknet.com

బయానా దాఖలుకు చివరి తేది: బయానాను వేలం సమయం ముగిసేలోగా ఆస్తి ఐడితో బయానా మొత్తం డిపాజిట్ చేయాలి మరియు లింక్ / మ్యాప్ చేయాలి. ఏదేని సాంకేతిక అంతరాయాన్ని నివారించేందుకు ముందస్తుగా ఆస్తి ఐడితో బయానా మొత్తాన్ని డిపాజిట్ చేయవలసిందిగా మరియు లింక్/మ్యాప్ చేయవలసిందిగా సూచించబడుతున్నారు.

ఆన్‌లైన్ ఈ–వేలం వెబ్ పోర్టల్ / వెబ్‌సైట్ ద్వారా నిర్వహించబడుతుంది. రిజిస్ట్రేషన్, లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు దిగువ సైట్‌లను దర్శించండి. ఆన్‌లైన్ ఈ–వేలం 10 నిమిషాల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్స్‌తో పైన తెలిపిన తేది మరియు సమయం వద్ద వెబ్ పోర్టల్ / వెబ్‌సైట్: https://baanknet.com ద్వారా నిర్వహించబడుతుంది. కాగోరు బిడ్డర్లు / కొనుగోలుదారులు తమ మొబైల్ నంబర్లు మరియు చెల్లుబాటులోగల ఇ–మెయిల్ ఐడి ఉపయోగించి https://baanknet.com (వెబ్‌సైట్ హోమ్ పేజీల్లో ఏర్పాటు చేయబడిన బయ్యర్ రిజిస్ట్రేషన్ – లింక్) ద్వారా నమోదు చేసుకోవలసి ఉంటుంది. కాగోరు బిడ్డర్లు / కొనుగోలుదారులు KYC డాక్యుమెంట్లు మరియు బ్యాంక్ వివరాలు అప్‌లోడ్ చేయవలసి ఉంటుంది. మొబైల్ నంబర్ మరియు ఇ–మెయిల్ ఐడి ఉపయోగించి https://baanknet.comపై నమోదు చేసుకోవలసి ఉంటుంది.
వేలం సంబంధిత విచారణల కొరకు ఇ–మెయిల్: ubin0556009@Unionbankofindia.Bank.in కు ఇ–మెయిల్ చేయండి లేదా విచారణల కొరకు సంప్రదించు నం. 8291220220. విచారణల కొరకు సంప్రదించు నం.9949763570
బిడ్డర్లు తమ బిడ్లు దాఖలు చేయుట మరియు ఇ–వేలం అమ్మకం ప్రొసీడింగ్స్‌లో పాల్గొనుటకు ముందు వేలం అమ్మకం యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు వెబ్‌సైట్ https://baanknet.com మరియు https://www.unionbankofindia.co.in / auction-property/view-auction-property.aspx చూడగలరు. గెలుపొందిన బిడ్డరుకు ఇ–బిడ్డింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత PSB Alliance Pvt. Ltd ద్వారా ఇ–మెయిల్ ద్వారా తెలియజేయబడుతుంది.
గమనిక: అమ్మకం ఏవేని సెక్యూరిటైజేషన్ అప్లికేషన్/ఇతర కేసుల ఫలితానికి లోబడి ఉంటుంది.
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 మరియు 9 క్రింద స్థిర సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం కొరకు 15 రోజుల ప్రకటన.

తేది: 07–10–2026, ప్రదేశం: హైదరాబాద్ — అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా